apmas

# మహిళా అభివృద్ధి సొసైటీ



ఏపిమాస్ "స్వయం సహాయం" భావనను విశ్వసించి, దాని గొప్పతనాన్ని గౌరవించి, తమ కార్యక్రమాలలో దానిని మార్గదర్శక సూత్రముగా పరిగణిస్తుంది. స్వయం సహాయ సంఘాలతో, వాటి సమాఖ్యలతో, రైతు సంస్థలతో, సహకార సంఘాలతో, ఇతర ప్రజా సంస్థలతో మరియు స్వయం సహాయాన్ని ప్రోత్సహించే సంస్థలతో కలసి పనిచేస్తుంది. స్వయం సహాయ ఉద్యమాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా 2001 జూన్ 14 న అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏపిమాస్ ప్రారంభించబడినది. క్రమేణా తన కార్యక్రమాలను, క్షేత్ర పరిధిని దేశంలోని వివిధ రాష్ట్రాలకు, ఏపిమాస్ విస్తరించింది.

ప్రభుత్వ ప్రతినిధులు, ఆర్థిక సంస్థలు, విద్య, పరిశోధన సంస్థల ప్రతినిధులు, ఎన్ జి ఓ లు (ప్రభుత్వేతర సంస్థలు), ఎస్ హెచ్ జి సమాఖ్యల మరియు రైతు సంస్థల ప్రతినిధులు, విభిన్న రంగాలకు చెందిన వారిని, ఏపిమాస్ పాలకవర్గ సభ్యులుగా కలిగి ఉన్నది. ఈ పాలకవర్గం సమర్ధవంతమైన, పారదర్శకతతో కూడిన పాలనను అందించడంతోపాటు, కార్యక్రమాల నిర్వహణలో, అభివృద్ధి రంగానికి చెందిన కీలక సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకోవడంలో, ఏపిమాస్ కు ఎంతగానో మార్గదర్శకత్వం అందిస్తున్నది.

హైదరాబాద్ లో ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్న ఏపిమాస్ కు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, బీహార్ రాష్ట్రాలలో 13 క్షేత్ర స్థాయి కార్యాలయాలు వున్నాయి. 98 మంది పూర్తిస్థాయి సిబ్బంది, 30 మంది కన్సల్టెంట్లు, 300 మంది సామాజిక కార్యకర్తల తోడ్పాటుతో వివిధ రకాల ప్రాజెక్టులను ఏపిమాస్ అమలు చేస్తున్నది. హైదరాబాదులో 30,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమైన ఏపిమాస్ ప్రధాన కార్యాలయ భవనంలో, వివిధ రకాల శిక్షణలు ఇవ్వడం, కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు,శిక్షణ పొందే వారు బసచేయడానికి తగిన వసతి సౌకర్యం వుంది .







## ఏపిమాస్ విలువలు

- స్వావలంబన
- నాణ్యతపట్ల శ్రద్ధ
- నిరంతర అధ్యయనం
- పారదర్శకత, జవాబుదారీతనం
- లైంగిక సమానత్వం, సామాజిక చేకూర్పు
- భాగస్వామ్యము మరియు ప్రజాస్వామ్య విధానాన్ని ప్రోత్సహించడం

## 2030 నాటికి ఆశయం

అట్టడుగు వర్గాలకు చెందిన మహిళల, రైతుల, స్థానిక సామాజిక వర్గాల నేతృత్వంలో, వారి సామాజిక, ఆర్థిక స్తితిలో మార్పుకు తోడ్పడే విభిన్న రకాల సేవలనందిస్తూ, దృఢత్వాన్ని కలిగి, స్వావలంబనతో పనిచేసే సంస్థల కొరకు సానుకూల జీవనోపాధుల ఏర్పాటుకు వేదికగా ఏపిమాస్ ఆవిర్భావం

## ఆశయ సాధన మార్గం

2030 నాటికి ఏపిమాస్ అనేక సంస్థల భాగస్వామ్యముతో నవీకరణలను, సుస్థిర జీవనోపాధులను సమకూర్చే సంస్థాగత నమూనాలను పరిచయంచేస్తూ, అందరిని ప్రభావితంచేస్తూ, అత్యాధునిక వనరుల సంస్థగా 10 లక్షల కుటుంబాలను క్రింది విధంగా ప్రభావితం చేస్తుంది ...

- సహ భాగస్వామ్యముతో నాణ్యత ప్రమాణాలను, కొలమానాలను రూపకల్పన చేయుటము
- శక్తి సామర్థ్యాల పెంపుదల
- ప్రభావ వంతమైన సేవలు - సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక, మార్కెట్, ప్రాథమిక వనరుల అందుబాటు
- మహిళల నాయకత్వంతో పనిచేసే సంస్థలు, విభిన్న సామాజిక సంస్థల మధ్య అనుసంధానం
- విధ్య, ఆరోగ్యము, పౌష్టికాహారము మరియు నీరు, పారిశుధ్యా సేవలను సమ్మిళితం చేయుట
- రుజువులతో కూడిన విధాన రూపకల్పనకు కృషి చేయుట

## లక్ష్యాలు

- సామర్ధ్యం పెంపుదల, సంస్థల సంరక్షణ, నిర్వహణ, జ్ఞానము పెంపుదలకు, దేశ విదేశాలలోని ప్రభుత్వ, విద్యా సంస్థలు, దాతృత్వ సంస్థలు, కార్పోరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, తదితర కీలక సంస్థలకు, పేరెన్నికగన్న భాగస్వామ్య సంస్థగా ఏపిమాస్ ఆవిర్భావం
- జీవనోపాధుల సంస్థలు స్వావలంబనతో, అత్యున్నత ప్రమాణాలతో, తమసభ్యుల కుటుంబాలు విపత్కర పరిస్థితులను తట్టుకొని జీవించడానికి అవసరమైన భాగస్వామ్యాలను, అనుసంధానాలను కలిగి వుండడం
- ప్రజాస్వామ్య విధానాలతో పనిచేసే కనీసం 1000 స్వయం సహాయక సంఘాల సమాఖ్యలు, రైతు ఉత్పత్తి దారుల సంస్థలు, వాటి సమాఖ్యలు అనేక రకాల సేవలను అందించడం ద్వారా తమ సభ్యుల కుటుంబాల ఆదాయం మూడింతలు పెంపొందించటము
- లైంగిక సమానత్వంతో కనీసం లక్ష మంది మహిళలు వారి కుటుంబాలలోను, సంస్థలలోను నాయకత్వం, నిర్ణయాధికారంకలిగి, ఆస్తులను సమకూర్చుకుని వుండడం.
- ఏపిమాస్ సంరక్షణతో పనిచేస్తే సంస్థలు, తమ సభ్యుల కుటుంబాలు తమహక్కులను, అధికారాలను పొందుతూ ఆరోగ్యం, విద్య, పౌష్టికాహారం, నీరు, పారిశుద్ధ్యం వంటి సేవలను ఉపయోగించుకుంటూ నాణ్యమైన జీవితాలను గడుపుతుంటారు.

## ఏపిమాస్ ప్రస్థానం

ఏపిమాస్ ఆవిర్భవించిన తొలిసంవత్సరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, నాబార్డు విధానాలకు, ప్రాధాన్యతలకు, కార్యక్రమాలకు అనుగుణంగా స్వయం ప్రతిపత్తితో, స్వావలంబనతో పనిచేసే ప్రజా సంస్థలను ప్రోత్సహించింది. గడచిన ౨౦ సంవత్సరాలలో ఏపిమాస్ క్షేత్ర స్థాయి అనుభవాలతో, అధ్యయనాలతో వివిధ రకాల సహభాగ శిక్షణ పద్ధతులను, శిక్షణ కరదీపికలను రూపొందించి, స్వావలంబన కలిగిన ప్రజాసంస్థలకు తోడ్పాటు అందించగలిగే 5,00,000 (ఐదు లక్షల) మంది కార్యకర్తలకు శిక్షణయిచ్చింది. స్వయం సహాయ ఉద్యమం స్వయం ప్రతిపత్తితో, స్వావలంబనతో ముందడుగు వేసేలా చూడడం కోసం, 'డి జి ఆర్ వి' అనబడే జర్మనీ సహకార సమాఖ్య భాగస్వామ్యం లో ఏపిమాస్ 'స్వయంనియంత్రణ ఉద్యమమును' రూపొందించి అమలుచేస్తున్నది. గత దశాబ్ద కాలంగా ఏపిమాస్ 'రైతు ఉత్పత్తిదారుల సంస్థల' (ఎఫ్ పి ఓల) ఏర్పాటును ప్రోత్సహిస్తూ, వాటిని లాభదాయకమైన వ్యాపార సంస్థలుగా తీర్చిదిద్దడానికి కృషిచేస్తున్నది. ఇంతేకాకుండానీరు, పారిశుధ్యం, ఆరోగ్యం, పోషకాహారం, విద్య, మహిళల యాజమాన్యంతో నడిచే వ్యాపార సంస్థల నిర్వహణ మొదలగు కొన్ని వినూత్న ప్రయోగాత్మక కార్యక్రమాలను చేపడుతుంది. అంతేకాకా సమీకృతాభివృద్ధి పథకాలను ప్రోత్సహించడం ద్వారా గ్రామసీమలను పర్యావరణహిత ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం మొదలగునవి ఏపిమాస్ చేపట్టుటము జరిగినది.

### ఏపిమాస్ కార్యక్రమముల పరిధి

**తెలంగాణ రాష్ట్రము :**


- గ్రామీణ ప్రాంతములలో చిరు వ్యాపారాల అభివృద్ధి కార్యక్రమము (SVEP)
- గ్రామీణ వ్యవసాయేతర వ్యాపార సంస్థల ఏర్పాటు పథకము (HSBC)
- నీటి నాణ్యత తనిఖీ పథకము (WQMP)
- బోరపట్ల వ్యవసాయ పరికరాల అద్దె కేంద్రము (Borapatla CHC)
- పాఠశాల పరివర్తన కార్యక్రమము (UBS)
- తెలంగాణ రైతు ఉత్పత్తి దారుల కంపెని (TRPC)
- ఒకరి కోసం అందరు - అందరికోసం ఒకరు-భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థలకు రైఫీసెన్ మార్కెట్‌ను ఏర్పాటు చేయడం (GESTE)
- ఒక జిల్లా ఒక పంట - ప్రధాన మంత్రి చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహక పథకము (PMFMES)

**ఆంధ్ర ప్రదేశ్ :**

- హరిత విన్నూత్నకేంద్రలను ప్రోసహించడం (GIC)
- ఆపరేషన్ గ్రీన్స్ (Operations Green)
- క్లైమేట్ స్మార్ట్ విలేజ్ పథకము (CSVP)
- ఉద్యానవన శాఖ వారి రైతుల ఉత్పత్తిదారుల సంస్థలను ప్రోత్సహించడం మరియు వాటిని వ్యాపార సంస్థలుగా అభివృద్ధి చేయడం (AP Horticulture Project)
- పాడి పంటలు (Padi Pantalu)
- ఆదాయాన్ని వేగవంతం చేసే ఆశ పథకము (HHAI)
- సంపూర్ణ – పీలేరు ప్రాంతం లో మౌళిక సదుపాయాల అభివృద్ధి పథకము (PILER FSC Project)
- సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కింద క్లస్టర్ఆధారిత వ్యాపార సంస్థలుగా వ్యావహరించడం (AP- CBBOS Project)
- యునిసెఫ్ వారి పట్టణ ప్రజా యాజమాన్య నీరు, ఆరోగ్యము & పారిశుద్ధ్యం కార్య క్రమము (UNICEF WASH)
- ఉద్యాన శాఖ వారి రైతు ఉత్పతిదారుల సంస్థలను ఏర్పాటు చేసి వాటిని వ్యవసాయ వ్యాపార సంస్థలు గా అభివృద్ధి పరిచే పథకము (MIDH)

**బీహారు :**

- స్వయం సహాయక సంఘాలను & వాటి సమాఖ్యలను ఏర్పాటు చేసి తద్వారా జీవనోపాదులు. పెంపొందించే కార్యక్రము (E & Y)
- స్వయం నియంత్రణ ఉద్యమము (SOC Project) ద్వారా క్లస్టరు స్థాయి సమాఖ్యలు & స్వయం సహయక సంఘాల బలోపేతం
- నాబార్డు & జాతీయ సహకార అభివృద్ధి సంస్థ వారి సెంట్రల్ సెక్టార్ స్కీమ్‌కిం క్లస్టర్ ఆధారిత వ్యాపార సంస్థలుగా వ్యవహరించడం ( Nabard & NCDC- CBBOS)




**తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ :**

- వ్యవసాయంలో మహిళా సాధికారత ద్వారా లింగ సమానత్వాన్ని సాధించడం (AGEEWA)
- నీరు, ఆరోగ్యము & పారిశుద్ధ్యం కార్యక్రమము (WASH)
- నాబార్డు ద్వారా ఏర్పాటైన రైతు ఉత్పతిదారుల సంస్థలను బలోపేతం చేయుటకు కావలసిన సామర్థ్య పెంపుదల కార్యక్రమాలకు మద్దతు (RSA)
- నాబార్డు & జాతీయ చిన్న రైతుల అగ్రి బిజినెస్ కన్సార్టియం వారి సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కింద క్లస్టర్ ఆధారిత వ్యాపార సంస్థలుగా వ్యవహరించడం (Telangana-CBBO)
- ఆసియాలో స్థిరమైన సహకార వ్యవస్థ ద్వారా ఆర్థిక చెకూర్పు ప్రోసహించడం (WINGS-DGRV)

## సేవల వ్యాప్తి

ఏపిమాస్ ప్రస్తుతం మూడు రాష్ట్రాలలోని (ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ , బీహార్) 13,517 ప్రజా సంస్థల ద్వారా (౨౨౦ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, 4 రైతు ఉత్పత్తిదార సమాఖ్యలు, 13,131 స్వయం సహాయ సంఘాలు, 16౨ స్వయం సహాయ సమాఖ్యలు) ద్వారా రైతులకు, స్వయం సహకార సంఘాల మహిళలకు నేరుగా సేవలందిస్తున్నది. ఇంతేకాకుండా, ఏపిమాస్ ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణా రాష్ట్రాలలో రైతు ఉత్పత్తి దారుల సంస్థలను ఏర్పాటుచేసే ప్రోత్సాహక సంస్థలకు (పాపి) తోడ్పాటును అందిస్తు, మార్గదర్శకత్వం వహిస్తున్నది.

## మా దాతలు

## భాగస్వాములు & సహకారులు

# భవిష్యత్తు సమాలోచన

ఏపిమాస్ గత 20 సంవత్సరాల ప్రస్థానంలోఅట్టడుగు వర్గాల మహిళల,అభివృద్ధికిదూరమైన ప్రజల, సాధికారతకు, తద్వారా పేదరిక నిర్మూలనకు తోడ్పదాలన్న తన ఆశయాన్ని సాధించే దిశగా ఏపిమాస్ ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటూనే, విజయవంతంగా పురోగమించింది. రాబోయే సంవత్సరాలలో ఏపిమాస్ ప్రాధాన్యతలు :

- స్వయం సహాయ సంఘాల, జీవనోపాధుల రంగాలలో సామాజికకార్య కర్తలను తీర్చిదిద్దే కార్యక్రమములను కొనసాగించటము
- రైతు ఉత్పత్తి దారుల సంస్థలను ఏర్పాటు చేయడం, అవి ఉత్పత్తుల విలువల గొలుసు చేపట్టే వ్యాపార సంస్థలుగా ఎదగడానికి అనువైన నమూనాలను, నవీకరణలను రూపొందించడం.ఎఫ్ పి ఓ లకు సాంకేతిక సేవలను అందించే వనరుల కేంద్రంగా కీలక పాత్ర పోషించడం
- వాతావరణ ప్రతికూల పరిస్థితులను తట్టుకొనే వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం
- సామర్ధ్యం పెంపుదల, పరిశోధనలు, అధ్యయనాలు వంటి రంగాలలో జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో వ్యూహాత్మక భాగ్యసామ్యము ఏర్పాటు చేసుకోవడం
- ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో, సి.ఎస్.ఆర్ నిధుల తోడ్పాటుతో, రైతు ఉత్పత్తి దారుల సంస్థలతో కలిసి పనిచేస్తూ, మానవాభివృద్ధి సూచికల పెంపుదల దిశగావిశిష్ట, వినూత్న ప్రయోగాత్మక కార్యక్రమాలను నిర్వహించడం
- పేదరిక నిర్మూలన కార్యక్రమాల నిర్వహణలో ప్రభుత్వంతో వ్యూహాత్మక సహకారాన్ని కొనసాగించడం

భవిష్యత్తులో కూడా మహిళల సాధికరత, అట్టడుగు వర్గాల ప్రజల, సమ్మిళిత అభివృద్ధికి, పురోగతికి దోహదంచేసే కార్యక్రమాల ప్రేరణకర్తగా కృషిచేయడానికి. ప్రజాస్వామ్య మార్గంలో, సహభాగ విధానంలో, న్యాయబద్ధంగా తన ప్రస్థానాన్నికొనసాగించడానికి ఏపిమాస్ నిస్సందేహంగా అంకితమై వుంటుంది, ఆసక్తితో వుంది. మేధావులు, నిష్ణాతులతో కూడిన ఏపిమాస్ పాలక వర్గం మార్గదర్శకత్వంలో, సమర్ధులైన మా సిబ్బంది తోడ్పాటుతో, అభివృద్ధిరంగములోని భాగస్వాముల, మరీ ముఖ్యంగా ఏపిమాస్ కలిసిపనిచేస్తున్న సామాజిక వర్గాల సహకారంతో, ఏపిమాస్ ప్రస్థానం విజయవంతంగా పురోగమిస్తుందనడంలో ఎటువంటి అనుమానం లేదు.


apmas

## మహిళా అభివృద్ధి సొసైటీ

హెచ్.ఐ.జి 11 & 12 హుడా కాలని, తానేషా నగర్, మణికొండ,
హైదరాబాదు - 500 089, తెలంగాణా రాష్ట్రము,

+91 - 8413 - 403118 info@apmas.org www.apmas.org

https://www.facebook.com/APMASHYD

https://www.linkedin.com/company/apmas